ప్రచురణ తేదీ : 05-07-2019 రచయిత పేజీని సమర్పించినవారు:______

# ఆశావాది ప్రకాస రావు



## 2-10-1963 గాంధీజయంతి
## కేశవ విద్యా నికేతన్, అనంతపురం.

నిషేధాక్షరి : సరస్వతీ స్తుతి

కం॥ కొమ్మా వాయీ జోతల్
నెమ్మిన్ విశ్వాక్షి! నిన్ను నేనెంతు నమా
ఇమ్మా తెల్విన్ వాసిన్
కమ్మని కావ్యార్థి దేలగా దగు శక్తిన్

సమస్య : దర్జమ్ముల కీజగత్తు దండుగ గాదా!

కం॥ ఎద్దులవలె పొర్లాడుచు
నిద్దురలో కాలమెల్ల నెరి గడిపెదు నా
మొద్దులకున్ గద్దలకున్
దర్జమ్ముల కీజగత్తు దండుగ గాదా!

దత్తపది : అంగీ, లుంగీ, భంగీ, రంగీ - ఒక నీతిబోధ

కం॥ అంగీకారము కాదుర
లుంగీతో బడికి బోవ లోలమతీ! కొ
భం గీల్గొన గురువుల జే
రం గీడుల్ దొలగు చదువు రాణించు సఖా

వర్ణన : శ్రీ తలమర్ల కళానిధి గారి ప్రోత్సాహము

కం॥ చిలిపిగ గీతముల్ గిలుకు చిన్నడు పిడని ఈసడింపకే
వలపును జూపుచున్ నుడుల వక్రత బాపగ శ్రద్ధబూనె, స
త్ఫలితము బొంద మత్కవిత, పావన మూర్తిని భారతీసుతున్
లలిత కవిత్వ కోవిదు కళానిధి దేశికు పూజ్యు వెన్నెదన్

ఆశువులు : (1) వసతిగృహ ఘనత

కం॥ కేశవ విద్యా సదనం
బాశలు పూయింపజేసి అస్పృశ్యులలో
ధీశక్తి యుక్తు లెల్లన్
పేశలముగ దిద్దితీర్చి పెంపు దనర్చున్

(2) స్వాతంత్ర్యసమరయోధులు
శ్రీ యస్. శివశంకరంగారి ఆదర్శము

తేగీ॥ భావి తరముల వారికి బాటవైచు
బదుకల్లు సదాశివు నద్యమందు

నడచి, శివశంకరముమాదు జడతబాపె
ఈ వికేతన పాలనశ్రీ నిధియయి

(విద్వాన్ శ్రీ తలమర్ల కళానిధిగారు అధ్యక్షులుగా, ఈ హరిజన బాలుర వసతిగృహ విద్యార్థులు, అనాటికే పద్యరచనలో కృషి చేస్తున్నవారు అయిన సర్వశ్రీ యం.ఆర్. పెద్దన్న, పి. బాలరాజు, యస్. రామాంజనేయులు, దండాఓబులేసు, కె. నరసింహులు, యం. తిరుపాలు మున్నగువారు పృచ్ఛకులు)

✣ ✦ ✣

## 26-1-1965 రిపబ్లిక్ దినోత్సవం
## సాంఘిక సంక్షేమ కళాశాల విద్యార్థుల వసతి గృహము, అనంతపురం.

నిషేధాక్షరి : జాతీయ పతాకం

కం॥ శ్రీ జననీ ప్రియ వస్త్రా!
భ్రాజత్ చక్రాంక! మాతృ భాగ్య కళాంకా!
తేజో రక్షా దక్షా!
మా జాతీయ త్రివర్ణ మాన్య పతాకా!

సమస్య : ఉత్తరమున భానుబింబ ముదయంబాయెన్

కం॥ చిత్తరి యొక్కతె మదిలో
హత్తెను ప్రేమంబు "భాను"డను వాతనితో
చిత్తమలర పతడంపిన
ఉత్తరమున, "భానుబింబ" ముదయంబాయెన్

దత్తపది : రాతిగుండు - చొప్పబెండు - పూలచెండు - బోడిగుండు - సతీ అనసూయా వృత్తాంతము

తే॥గీ॥ రాతిగుండుకొక్కల కోరిరా త్రిమూర్తు
లర్థి చొప్పబెండు పరీక్షయందునెంచి
పూలచెండనసూయా సతీ లలామ
బోడిగుండు బాలలజేసి బువ్వపెట్టె

వర్ణన : దురాశాపరులకు మనశ్శాంతి మార్గము

ఉ॥ అందని కొమ్మ కాయలకె అఱ్ఱులు చాచెద రాశ మీరగా
ఎందుకొ మానవాళి కడు పేర్మిర రావల నందకున్నచో



కొండలమెల్ల బాయ పొనకూర మనోహర భద్ర సంపదల్
నంద కిశోర మూర్తి నను నవ్వు ముఖంబున చూడనెంచుటీ

అంశములు : (1) దయాప్రాధాన్యం

కం॥ దయయే మోక్షద్వారము
దయనే యెల్లెడ సతమ్ము దలపగ వలయున్
దయయే ధర్మ రహస్యము
దయ జూపెడి మనసుండె దైవము కనుడీ

(2) శ్రీ భోగిశెట్టి జూగప్పగారు :

కం॥ శ్రీశైల జ్యోతి పత్రిక
నీశానుడు ప్రీతినొంద విర్మాపతియై
ప్రాశస్త్యంబున విబుధుల్
రీతిడు జూగప్ప సతిపె తేజోనిధియై

(3) విద్యార్థి పృచ్ఛకులగూర్చి

కం॥ ఇది నే జేసిన రెండవ
పదవౌ అవధాన మిందు పండితులనగా
సదయులు సోదరు లొప్పిరి
ముదమున స్మరియింతు వీరి పూన్కి సతంబున్

(శ్రీ బి. జూగప్ప, I.A.S.,(Retd)గారు అధ్యక్షులుగా, వసతిగృహ విద్యార్థులు సాహితీ సుస్థితినందు కొనాస్తున్న మిత్రులు సర్వశ్రీ జి. అంజనేయులు, బి.టి.యల్.యన్. చౌదరి, సముపులేటి శ్రీరాములు, ఎ. ముత్యాలమూర్తి, కొత్తపల్లి జయరాం, యం. శివన్న, బి. దేవదాసు (పద్యతులు పృచ్ఛక స్థానీయులు)

✣ ✦ ✣

## 16-5-1968
## గవర్నమెంట్ బేసిక్ ట్రైనింగ్ స్కూల్, అనంతపురం.

నిషేధాక్షరి : గురువుల గొప్పతనము

కం॥ శ్రమనాకందించును వ
శ్రమతగ బోధల్, జగమ్ముగావగ గుణముల్
విమలంబు గాగ దీర్చున్,
సుమధుర గురుదేవు సేవ శుభముల నొసగున్